

# మైక్రోఫైనాన్స్ పల్స్

సంచిక 12 – మే 2022

# విశ్లేషణ అధికారులు

## ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల
వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ – అనలిటిక్స్
shruti.joshi@equifax.com

వందనా పాంచాల్
అసోసియేట్ మేనేజర్
vandana.panchal@equifax.com

## సిడ్బి

సంజయ్ జైన్
జనరల్ మేనేజర్
ఈఆర్ డీవి
erdav@sidbi.in

రమేష్ కుమర్
మేనేజర్
ఎంపీఐవి -
ఈఆర్ డీవి
rameshk@sidbi.in

# సూచిక


| | |
|---|---|
| కార్యనిర్వాహక సారాంశం | 04 |
| సంక్షిప్తాలు మరియు పదకోశం | 05 |
| మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం | 06 |
| రుణ వితరణ వోకడలు | 09 |
| పరిరంగం రిస్క్ ప్రొఫైల్ | 12 |
| భౌగోళిక అవగాహన | 14 |
| సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్: రాజస్థాన్ | 17 |
| ఆకాంక్ష జిల్లాలు | 22 |
| కస్టమర్ స్థాయి విశ్లేషణ | 24 |

# కార్యనిర్వాహక సారాంశం

మైక్రో ఫైనాన్స్ పల్స్ 12వ సంచిక డిసెంబర్, 2021 నాటికి సమర్పించబడిన డాటా యొక్క స్నాప్ షాట్ మరియు ఆ డాటా ఆధారంగా ఆ సమయంలో మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ వృద్ధిని కవర్ చేసింది.

డిసెంబర్ 31, 2021 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 2,36,178 కోట్ల దగ్గర నిలిచాయి మరియు ప్రత్యక్ష రుణాలు 9.6 కోట్ల దగ్గర నిలిచాయి. త్రైమాసికం OND'21 లో రూ.66,849 కోట్ల విలువ గల రుణాలు వితరణ చేయబడ్డాయి. NBFC లలో సగటు టికెట్ పరిమాణం అత్యధికంగా నిలిచింది మరియు ఇది పరిరంగం సగటు టికెట్ పరిమాణం కన్నా ఎక్కువగా నిలిచింది. డిసెంబర్, 2021 లో పరిరంగం పోర్ట్ ఫోలియో బకాయిలు డిసెంబర్, 2020 కన్నా 3 శాతం వృద్ధిని సాధించాయి మరియు త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో సెప్టెంబర్, 2021 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో 4 శాతం వృద్ధిని సాధించాయి. పోర్ట్ ఫోలియో బకాయిలకు బ్యాంకులు అత్యధికంగా సహకారాన్ని అందించాయి, వాటి తరువాత NBFC-MFI లు అందించాయి.

OND'20 తో పోలిస్తే OND'21 లో రుణ వితరణ చేసిన సొమ్ము 7 శాతం వృద్ధిని చూపించింది. అన్ని త్రైమాసికాలలో బ్యాంకులు అత్యధికంగా రుణ వితరణ చేయగా, వాటి తరువాత స్థానంలో NBFC-MFI లు నిలిచాయి. 30 వేలు మరియు 30 వేల పైన ఉన్న టికెట్ సైజ్ కేటగిరి సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని చూపించింది. 55 శాతం కన్నా ఎక్కువ రుణ వితరణ 20 వేల నుండి 50 వేల టికెట్ సైజ్ కేటగిరిలో జరిగింది. OND'20 తో పోలిస్తే OND'21 లో సగటు టికెట్ పరిమాణం 23 శాతం పెరిగింది.

సెప్టెంబర్, 2021 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో 1-179 రోజుల రుణ అపరాధం 18.77 శాతం నుండి 13.80 శాతానికి తగ్గింది. 60-179 రోజుల రుణ అపరాధం సెప్టెంబర్, 2021 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో పెరిగింది.

డిసెంబర్ 31, 2021 నాటికి టాప్ 10 రాష్ట్రాలు మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలకి 82 శాతం సహకారం అందించింది. మైక్రో ఫైనాన్స్ పరిరంగంలో రూ. 30,562 కోట్ల సహకారాన్ని అందించి తమిళనాడు రాష్ట్రం అగ్ర స్థానంలో నిలిచింది. డిసెంబర్ 31, 2021 నాటికి, మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో తమిళనాడు, బీహార్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక మరియు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచింది. 90+ రోజుల రుణ అపరాధం పశ్చిమ బెంగాల్ లో పరిరంగం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.

ఈ సంచికలో రాజస్థాన్ రాష్ట్రం సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ కవర్ చేయబడింది. డిసెంబర్ 31, 2021 నాటికి రాజస్థాన్ రాష్ట్రంలో పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 10,812 కోట్ల దగ్గర నిలిచింది. త్రైమాసికం OND'21 లో రూ. 2,903 కోట్ల విలువ గల రుణాలు రాజస్థాన్ రాష్ట్రంలో వితరణ చేయబడ్డాయి. అన్నీ రుణ దాతలలో NBFC ల సగటు టికెట్ పరిమాణం అత్యధికంగా నిలిచింది. అన్నీ రుణ దాతలలో రాజస్థాన్ రాష్ట్రం లో 90+ రోజుల రుణ అపరాధం లాభాపేక్ష లేని MFI లలో అతి తక్కువగా నిలిచింది. త్రైమాసికం AMJ'21 లో తప్ప మిగిలిన త్రైమాసికలలో 60 శాతం కన్నా ఎక్కువ వితరణ చేసిన రుణాలు 20 వేల నుండి 50 వేల టికెట్ సైజ్ కేటగిరి లో ఉన్నాయి. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో రాజస్థాన్ రాష్ట్రంలో పోర్ట్ ఫోలియో బకాయిలు డిసెంబర్, 2020 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో 15 శాతం వృద్ధిని సాధించాయి.

MFI పల్స్ రిపోర్ట్ 12 వ సంచికలో డిసెంబర్ 31, 2021 నాటికి కస్టమర్ స్థాయి విశ్లేషణ కవర్ చేయడం జరిగింది. 70 శాతం కన్నా ఎక్కువ కస్టమర్లు కేవలం ఒక రుణం మాత్రమే కలిగి ఉన్నారు. రెండు రుణాలు కలిగిన అతి ఎక్కువ కస్టమర్లు లాభాపేక్ష లేని MFIల లో ఉన్నారు.

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- Aspirational Districts (AD) - Districts (currently 117 in no.) identified by NITI Aayog, GoI, in January 2018, for improvement to enhance Human Development Index, in turn, based on composite indicators like Health & Nutrition, Education, Agriculture & Water Resources, Financial Inclusion, Skill Development and Basic Infrastructure. యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాధమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది

- 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30 + రుణ అపరాధం = 30-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90 + రుణ అపరాధం = 90-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు

- OND'20 = అక్టోబర్ 2020 నుండి డిసెంబర్ 2020
- JFM'21 = జనవరి 2021 నుండి మార్చి 2021
- AMJ'21 = ఏప్రిల్ 2021 నుండి జూన్ 2021
- JAS'21 = జులై 2021 నుండి సెప్టెంబర్ 2021
- OND'21 = అక్టోబర్ 2021 నుండి డిసెంబర్, 2021

EQUIFAX


sidbi



# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

# డిసెంబర్ 31, 2021 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం

| డిసెంబర్ 31, 2021 నాటికి స్నాప్‌షాట్ | Banks | SFBs | NBFC-MFIs | NBFCs | Not for Profit MFIs | Total Industry |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 25,532 | 12,677 | 26,892 | 5,997 | 834 | 71,932 |
| ప్రత్యక్ష రుణాలు ('000) | 36,177 | 15,591 | 36,395 | 6,505 | 1,102 | 95,770 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో) | 93,841 | 39,675 | 84,065 | 16,337 | 2,260 | 236,178 |
| వితరణ సొమ్ము కోట్లలో- OND' 21 | 26,487 | 11,957 | 23,105 | 4,407 | 893 | 66,849 |
| సగటు టికెట్ పరిణామం - OND' 21 | 41,760 | 41,177 | 36,095 | 44,284 | 31,268 | 39,489 |
| 30+ రుణ అపరాధం (POS) | 12.00% | 8.45% | 6.23% | 5.21% | 1.30% | 8.78% |
| 90+ రుణ అపరాధం (POS) | 5.19% | 2.91% | 2.14% | 1.78% | 0.65% | 3.44% |





- డిసెంబర్ 31, 2021 నాటికి పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 2,36.178 కోట్ల దగ్గర నిలవగా, ప్రత్యక్ష రుణాలు 9.6 కోట్ల దగ్గర నిలిచింది
- త్రైమాసికం OND '21 కి వితరణ సొమ్ము రూ. 66,849 కోట్ల దగ్గర నిలిచింది.
- OND'21 లో NBFC ల సగటు టికెట్ పరిమాణం మొత్తం పరిరంగం సగటు టికెట్ పరిమాణం కన్నా ఎక్కువగా నిలిచింది.
- బ్యాంకుల 30+ రోజుల రుణ అపరాధం మరియు 90+ రోజుల రుణ అపరాధం పరిరంగం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.

# మైక్రో ఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

పోర్ట్ ఫోలియ బకాయిలు (కోట్లలో)

| వివరాలు | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 | Dec' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 96,683 | 109,867 | 95,674 | 92,725 | 93,841 |
| SFBs | 38,109 | 38,903 | 35,345 | 36,863 | 39,675 |
| NBFC-MFIs | 73,166 | 79,420 | 72,856 | 79,932 | 84,065 |
| NBFCs | 18,988 | 18,992 | 16,140 | 14,621 | 16,337 |
| లాభాపేక్ష లేని MFI లు | 1,872 | 2,095 | 2,045 | 1,982 | 2,260 |
| పరిశ్రమ మొత్తం | 228,818 | 249,277 | 222,060 | 226,123 | 236,178 |
| Q-o-Q వృద్ధి రేటు % | 0% | 9% | -11% | 2% | 4% |

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు




- సెప్టెంబర్, 2021 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో MFI పరిరంగం త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో 4 శాతం వృద్ధిని సాధించింది
- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో డిసెంబర్, 2020 తో పోలిస్తే డిసెంబర్, 2021 లో MFI పరిరంగం 3 శాతం వృద్ధిని సాధించింది.
- డిసెంబర్, 2020 నుండి డిసెంబర్, 2021 వరకు బ్యాంకులు పోర్ట్ ఫోలియో బకాయిలకు అత్యధికంగా సహకారం అందించి మొదటి స్థానంలో నిలవగా, NBFC-MFI లు రెండవ స్థానంలో నిలిచాయి.

EQUIFAX®

sidbi




# వితరణ పోకడలు

# సంస్థ వారీగా రుణ వితరణ పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| రుణదాత రకం | OND' 20 | JFM'21 | AMJ'21 | JAS'21 | OND' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 100 | 111 | 41 | 77 | 63 |
| SFB లు | 21 | 32 | 9 | 36 | 29 |
| NBFC-MFI లు | 65 | 77 | 19 | 69 | 64 |
| NBFC లు | 7 | 11 | 3 | 8 | 10 |
| లాభాపేక్ష లేని MFI లు | 2 | 3 | 1 | 2 | 3 |
| మొత్తం పరిశ్రమ | 195 | 234 | 73 | 192 | 169 |

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు





- త్రైమాసికం OND'21 లో వితరణ చేసిన రుణాల సంఖ్య త్రైమాసికం OND'20 తో పోలిస్తే 13 శాతం తగ్గాయి, కాని రుణ వితరణ చేసిన సొమ్ము అదే సమయంలో 7 శాతం పెరిగింది.
- అన్ని త్రైమాసికాలలో అతి ఎక్కువగా రుణ వితరణ చేసి మొదటి స్థానంలో బ్యాంకులు నిలవగా, రెండవ స్థానంలో NBFC-MFI లు నిలిచాయి.
- త్రైమాసికం JAS'21 తో పోలిస్తే OND'21 లో NBFC లు మరియు లాభాపేక్ష లేని MFI లు వృద్ధిని చూశాయి.

# పరిరంగం టికెట్ సైజ్ పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| Ticket Size | OND' 20 | JFM' 21 | AMJ' 21 | JAS' 21 | OND' 21 | సంవత్సరం పై సంవత్సరం వృద్ధి శాతం |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 35 | 19 | 8 | 18 | 10 | -71% |
| 10వేల నుండి 20 వేల వరకు | 20 | 18 | 7 | 20 | 12 | -40% |
| 20 వేల నుండి 30 వేల వరకు | 32 | 40 | 12 | 34 | 24 | -25% |
| 30వేల నుండి 40 వేల వరకు | 43 | 58 | 16 | 47 | 46 | 7% |
| 40 వేల నుండి 50 వేల వరకు | 29 | 38 | 11 | 29 | 29 | 0% |
| 50 వేల నుండి 60 వేల వరకు | 18 | 28 | 9 | 25 | 23 | 28% |
| 60 వేల పైన | 18 | 33 | 9 | 19 | 25 | 39% |
| మొత్తం | 195 | 234 | 73 | 192 | 169 | -13% |
| Q-o-Q loan disbursal growth rate % | - | 20% | -69% | 163% | -12% | - |
| మొత్తం దేశం సగటు టికెట్ పరిణామం | 32,109 | 38,789 | 35,793 | 35,110 | 39,489 | - |
| Q-o-Q ATS growth rate % | - | 21% | -8% | -2% | 12% | - |

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)




- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో 50 వేలు మరియు 50 వేల పైన టికెట్ సైజ్ కేటగిరి 25 శాతం వృద్ధిని చూసింది. వితరణ అయిన రుణాలలో 55 శాతం కంటే ఎక్కువ 20 వేల నుండి 50 వేల టికెట్ సైజ్ కేటగిరి లో ఉన్నాయి.
- త్రైమాసికం OND' 20 తో పోలిస్తే త్రైమాసికం OND' 21 లో సగటు టికెట్ పరిణామం 23 శాతం పెరిగింది.





# పరిరంగం రిస్క్ ప్రొఫైల్

# రుణ అపరాధ పోకడలు

రోజుల వారీగా రుణ అపరాధం

| రిపోర్టింగ్ త్రైమాసికం | 1-29 రోజుల రుణఅపరాధం | 30-59 రోజుల రుణఅపరాధం | 60-89 రోజుల రుణఅపరాధం | 90-179 రోజుల రుణఅపరాధం | 1-179 రోజుల రుణఅపరాధం |
|---|---|---|---|---|---|
| డిసెంబర్'20 | 7.50% | 4.73% | 3.49% | 4.96% | 20.68% |
| మార్చి'21 | 4.55% | 2.90% | 2.01% | 4.12% | 13.58% |
| జూన్'21 | 14.90% | 10.14% | 3.38% | 3.01% | 31.43% |
| సెప్టెంబర్'21 | 8.64% | 5.44% | 1.74% | 2.95% | 18.77% |
| డిసెంబర్'21 | 5.03% | 3.19% | 2.14% | 3.44% | 13.80% |

రోజుల వారీగా రుణ అపరాధం





- 1-179 రోజుల రుణ అపరాధం సెప్టెంబర్ 2021 నాటికి 18.77 శాతం దగ్గిర నిలవగా, ఈ శాతం డిసెంబర్, 2021 నాటికి 13.80 కి తగ్గింది.
- 60 నుండి 179 రోజుల రుణ అపరాధం సెప్టెంబర్ 2021 తో పోలిస్తే డిసెంబర్. 2021 లో పెరిగింది.




# భౌగోళిక వ్యాప్తి

## డిసెంబర్ 31, 2021 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిక ప్రాంతం వారీగా పోర్ట్ ఫోలియో బకాయిలు




- డిసెంబర్ 31, 2021 నాటికి టాప్ 10 రాష్ట్రాలు మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 82 శాతం సహకారాన్ని అందించాయి.
- రూ.30,652 కోట్ల పోర్ట్ ఫోలియో బకాయిలతో తమిళ నాడు రాష్ట్రం చిన్న తరహా విత్తీయ సంస్థల పరి రంగంలో అగ్ర స్థానంలో నిలిచింది
- డిసెంబర్ 31, 2021 నాటికి తమిళ నాడు, బీహార్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక మరియు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచాయి

# డిసెంబర్ 31 , 2021 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిక ప్రాంతం వారీగా పోర్ట్ ఫోలియో బకాయిలు




- టాప్ 5 రాష్ట్రాల **90+** రోజుల రుణ అపరాధ బక్కెట్లు ఇలా ఉన్నాయి

| తమిళ నాడు | బీహార్ | పశ్చిమ బెంగాల్ | కర్ణాటక | ఉత్తర ప్రదేశ్ |
|---|---|---|---|---|
| **2.54%** | **2.71%** | **7.88%** | **2.01%** | **2.01%** |

- పశ్చిమ బెంగాల్ 90+ రోజుల రుణ అపరాధం పరి రంగం 90+ రోజుల 3.44 శాతం రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది.



గమనిక : పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారంగా రుణ అపరాధం లెక్కించబడింది.

EQUIFAX®

sidbi





# సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం: రాజస్థాన్


# రాజస్థాన్: రాష్ట్ర ముఖచిత్రం

| డిసెంబర్ 31,2021 నాటికి రాజస్థాన్ రాష్ట్రం వీక్షణ | Banks | SFBs | NBFC-MFIs | NBFCs | Not for Profit MFIs | మొత్తం పరిశ్రమ |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 2,107 | 556 | 1,738 | 193 | 9 | 4,603 |
| పోర్ట్ ఫోలియో బకాయిలు(కోట్లలో) | 4,765 | 1,334 | 4,163 | 534 | 16 | 10,812 |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో మార్కెట్ వాటా | 44% | 12% | 39% | 5% | 0% | - |
| రుణ వితరం సొమ్ము (కోట్లలో) -OND' 21 | 1,192 | 371 | 1,180 | 154 | 6 | 2,903 |
| సగటు టికెట్ పరిమాణం (రూ`) - OND' 21 | 36,209 | 37,792 | 36,319 | 42,946 | 31,738 | 36,744 |
| 30+ రుణ అపరాధం (POS) | 9.73% | 6.61% | 6.83% | 7.07% | 3.85% | 8.09% |
| 90+ రుణ అపరాధం (POS) | 4.03% | 2.75% | 2.25% | 2.21% | 1.34% | 3.09% |


క్రియాశీల రుణాలు (వేలల్లో )




పోర్ట్ ఫోలియో (కోట్లలో)




వితరణ సొమ్ము (కోట్లలో) **-OND' 21**




Banks SFBs NBFC-MFIs NBFCs Not for Profit MFIs


- డిసెంబర్, 2021 నాటికి రాజస్థాన్ రాష్ట్రం పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 10,812 కోట్ల దగ్గిర నిలిచింది
- పోర్ట్ ఫోలియో బకాయిలకి బ్యాంకులకి అత్యధిక సహకారాన్ని అందించాయి, వాటి తరువాత NBFC-MFI లు రెండవ స్థానంలో నిలిచాయి
- రాజస్థాన్ రాష్ట్రంలో త్రైమాసికం OND' 21 లో రూ. 2,903 కోట్ల విలువ గల రుణాలు వితరణ చేయబడ్డాయి
- అన్ని రుణ దాతలలో NBFCల సగటు టికెట్ పరిమాణం ఎక్కువగా నిలిచింది
- రాజస్థాన్ లో అన్ని రుణదాతలలో 90+ రోజుల రుణ అపరాధం లాభాపేక్ష లేని MFIలలో అతి తక్కువగా నిలిచింది

# రాజస్థాన్ – పరి రంగం టికెట్ పరిమాణం పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| టికెట్ పరిమాణం | OND‘20 | JFM‘21 | AMJ'21 | JAS' 21 | OND’21 | Y-o-Y వృద్ధి రేటు |
|---|---|---|---|---|---|---|
| 0K-10K | 88 | 93 | 37 | 94 | 59 | -33% |
| 10K-20K | 40 | 75 | 32 | 70 | 43 | 8% |
| 20K-30K | 168 | 224 | 59 | 164 | 107 | -36% |
| 30K-40K | 274 | 362 | 73 | 247 | 261 | -5% |
| 40K-50K | 137 | 211 | 49 | 158 | 145 | 6% |
| 50K-60K | 74 | 137 | 36 | 108 | 93 | 26% |
| 60K Plus | 80 | 135 | 38 | 79 | 82 | 2% |
| **మొత్తం** | 861 | 1,237 | 324 | 920 | 790 | -8% |
| **Q-o-Q రుణ వితరణ వృది రేటు** | - | 44% | -74% | 184% | -14% | - |
| All India ATS (`) | 35,204 | 37,419 | 35,797 | 34,942 | 36,744 | - |
| **Q-o-Q ATS వృద్ధి రేటు** | - | 6% | -4% | -2% | 5% | - |

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)





- రాజస్థాన్ రాష్ట్రంలో OND’20పై OND’21లోవితరణ అయిన రుణాల సంఖ్య 8 శాతం దిగజారింది
- త్రైమాసికం AMJ’ 21 మినహా మిగిలిన త్రైమాసికలలో వితరణ అయిన మొత్తం రుణాలలో 60 శాతం రుణాలు 20 వేల నుండి 50 వేల టికెట్ పరిమాణం కేటగిరీ లో జరిగాయి
- రాజస్థాస్ రాష్టంలో సగటు టికెట్ పరిమాణం JAS’21 నుండి OND’21 తో పోలిస్తే 5 శాతం మరియు OND’20 నుండి OND’21 తో పోలిస్తే 4 శాతం పెరిగింది

# రాజస్థాన్: పోర్ట్ ఫోలియో పోకడలు

పోర్ట్ ఫోలియో పోకడలు (కోట్లలో)


| వివరాలు | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 | Dec' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 4,222 | 5,346 | 4,768 | 4,844 | 4,765 |
| SFBలు | 1,173 | 1,300 | 1,177 | 1,280 | 1,334 |
| NBFC-MFIలు | 3,261 | 3,771 | 3,389 | 3,860 | 4,163 |
| NBFCలు | 748 | 665 | 531 | 496 | 534 |
| లాభాపేక్ష లేని MFIలు | 3 | 3 | 2 | 14 | 16 |
| రాజస్థాన్ | 9,407 | 11,085 | 9,867 | 10,494 | 10,812 |
| **Q-o-Q** రుణ వితరణ వృద్ధి రేటు **%** | - | 18% | -11% | 6% | 3% |




- డిసెంబర్ 2020 పై డిసెంబర్ 2021 లో రాజస్థాన్ రాష్ట్రం పోర్ట్ ఫోలియో బకాయిలలో 15 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని చూసింది
- డిసెంబర్, 2020 పై డిసెంబర్ 2021 లో లాభాపేక్ష లేని MFI లు అత్యధికంగా 433 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని చూశాయి. వాటి తరువాత NBFC – MFI లు అదే సమయంలో 28 శాతం వృద్ధిని చూశాయి.
- బ్యాంకులు మరియు NBFC లు పోర్ట్ ఫోలియో బకాయిలలో 80 శాతం కన్నా ఎక్కువ సహకారాన్ని అందించాయి.

# రాజస్థాన్ రాష్ట్రం – 90+ రోజుల రుణ అపరాధ పోకడలు

| రుణదాత రకం | Dec' 20 | Mar' 21 | Jun' 21 | Sep' 21 | Dec' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 1.78% | 1.67% | 1.52% | 2.29% | 4.03% |
| SFB లు | 2.78% | 2.86% | 1.91% | 3.87% | 2.75% |
| NBFC-MFI లు | 2.84% | 2.04% | 2.65% | 1.73% | 2.25% |
| NBFC లు | 1.63% | 2.28% | 3.63% | 4.10% | 2.21% |
| లాభాపేక్ష లేని MFI లు | 4.25% | 4.25% | 1.47% | 2.26% | 1.34% |
| రాజస్థాన్ | 2.26% | 1.98% | 2.07% | 2.36% | 3.09% |




- సెప్టెంబర్ 2021 పై డిసెంబర్ 2021 లో రాజస్థాన్ రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధం పెరిగింది
- సెప్టెంబర్ 2021 తో పోలిస్తే SFBలలో, NBFCలలో మరియు లాభాపేక్ష లేని MFIలలో 90+ రోజుల రుణ అపరాధం మెరుగుదల చూపించింది
- డిసెంబర్ 2021 నాటికి, రాజస్థాన్ రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధం కన్నా బ్యాంకులలో 90+ రోజుల రుణ అపరాధం ఎక్కువగా నిలిచింది

EQUIFAX

sidbi



# ఆకాంక్ష జిల్లాలు


# ఆకాంక్ష జిల్లాలు - డిసెంబర్ 2021 నాటికి పర్యావలోకనం

| ఆకాంక్ష జిల్లాల వృద్ధి వివరాలు | డిసెంబర్ 2017 | డిసెంబర్ 2021 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| క్రియాశీల కస్టమర్ వ్యాప్తి (వేలల్లో) | 4,155 | 8,618 | 107% |
| వితరణ సొమ్ము (కోట్లలో) | 14,374 * | 35,343** | 146% |
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 6,925 | 13,363 | 93% |
| పోర్ట్ ఫోలియో బకాయులు (కోట్లలో) | 11,175 | 31,918 | 186% |
| **30+** రుణ అపరాధం | 1.54% | 6.87% | - |
| **90+** రుణ అపరాధం | 0.75% | 2.70% | - |


- డిసెంబర్ 31 నాటికి 1.33 కోట్ల క్రియాశీల రుణాలకు వ్యతిరేకంగా ఆకాంక్ష జిల్లాల పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 31,918 కోట్ల దగ్గర నిలబడింది
- డిసెంబర్ 2017 తో పోలిస్తే డిసెంబర్ 2021 లో ఆకాంక్ష జిల్లాలలో క్రియాశీల కస్టమర్ల వ్యాప్తి 107 శాతం పెరిగింది
- జనవరి 2021 నుండి డిసెంబర్ 2021 వరకు రూ 35,343 కోట్ల రుణాలు వితరణ చేయడం జరిగింది
- బ్యాంకులు మరియు చిన్న విత్తీయ బ్యాంకులలో 30+ మరియు 90+ రుణ అపరాధం మొత్తం ఆకాంక్ష జిల్లాల 30+ మరియు 90+ రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది

పోర్ట్ ఫోలియో (కోట్లలో)

రుణ వితరణ సొమ్ము (కోట్లలో) - జనవరి'21 నుండి డిసెంబర్'21 వరకు




రుణదాత రకం ప్రకారం పోర్ట్ ఫోలియో బకాయిలలో 30+ మరియు 90+ రుణ అపరదాహం





గమనిక: *రుణ వితరణ జనవరి 2017 నుండి డిసెంబర్ 2017 వరకు
** రుణ వితరణ జనవరి 2021 నుండి డిసెంబర్ 2021 వరకు
పోర్ట్ ఫోలియో బకాయల ఆధారంగా రుణ అపరాధం లెక్కించబడింది



# కస్టమర్ స్థాయి విశ్లేషణ

# డిసెంబర్ 31, 2021 నాటికి కస్టమర్ స్థాయి విశ్లేషణ

ప్రత్యేక ప్రత్యక్ష
రుణగ్రహీతలు (వేలల్లో)




- ఒక రుణం పోర్ట్ ఫోలియో బకాయిలతో ఉన్న కస్టమర్లు (0-179 రోజుల బకాయిలు)
- రెండు రుణాల పోర్ట్ ఫోలియో బకాయిలతో ఉన్న కస్టమర్లు (0-179 రోజుల బకాయిలు)
- మూడు మరియు ఆపైన రుణాలలో బకాయిలు ఉన్న కస్టమర్లు (0-179 రోజుల బకాయిలు)

- 70 శాతం పై కస్టమర్లు ఒకే ఒక్క రుణ బకాయిలతో ఉన్నారు
- 2 రుణ బకాయిలతో ఉన్న అతి ఎక్కువ కస్టమర్లు లాభాపేక్ష లేని MFI లలో ఉన్నారు

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత ఎన్నో సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింనది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME  రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE  కు నాయకత్వం వహించింది

# మైక్రోఫైనాన్స్ రంగంలో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి, 2020 నాటికి బ్యాంక్ 100 MFI లకు 19,871 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో  సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

# ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగము నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం.  ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్బిఎఫ్సిలు, ఎంఎఫ్ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది

# నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్ధత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.

Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

.

## CONTACT DETAILS

సంప్రదింపు వివరాలు

ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్  అంధేరి ఘుటకోపర లింకు రోడ్డు
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093
టోల్ ఫ్రీ నం.  1800 2093247
ecissupport@equifax.com

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్వావలంబన  భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్)
ముంబై - 400 051 మహారాష్ట్ర
టోల్ ఫ్రీ నం. : 1800 226753

www.sidbi.in/en

**Copyright © 2022, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.**